మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 30
పేజీలు : 3
ఆదివారం
17.08.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

## చిట్టా బయటపెట్టిన
# డాక్టర్ నమ్రత



## సరోగసి పేరుతో రూ.20 నుంచి రూ.30 లక్షలు వసూలు
## ఏజెంట్లను నియమించుకుని పిల్లలను కొనుగోలు



**టి మీడియా,ఆగస్ట్ 16,హైదరాబాద్ బ్యూరో:**

### ఫిర్యాదుతో బయట పడ్డ బాగోతం

సృష్టి ఆస్పత్రి కేసు ఓ దంపతులు ఫిర్యాదు చేయడంతో జూలై 27వ తేదీన బయటపడింది. దీంతో పోలీసులు విచారణ జరిపి డాక్టర్ నమ్రత విశాఖలో డాక్టర్ కల్యాణి, టెక్నిషియన్ చెన్నారావుతో పాటు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ఎనస్తీషియన్ సదానంద్?లు అరెస్టు చేశారు. సరోగసి పద్దతి ద్వారా పిల్లలు లేని వారికి ప్రయోజనం చేకూరుస్తామని నమ్మబలికి నమ్రత వేరే వారి శిశువులకు కొనుగోలు చేసి బాధితులకు విక్రయించి ప్రస్తుతం జైలు జీవితం గడుపతున్నారు. ఈ ఘటన తర్వాత విచారణ చేపట్టిన పోలీసులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని వెల్లడించారు.ఆ హాస్పిటల్? రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లకు 2021లోనే గడువు తీరిందని తెలిపారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ వ్యవహారంపై గతంలోని ప్రెస్‌మీట్‌లో డీసీపీ రష్మీ పెరుమాళ్ పలు విషయాలను వెల్లడించారు. సంతానం కలగని దంపతులను సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత మోసగించిందని తెలిపారు.

### టెస్ట్‌లు అని చెప్తారు

సంతానం కలగని దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు వెళ్లిన అనంతరం దంపతులకు డాక్టర్ నమ్రత పలు టెస్ట్?లు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని సరోగసీ ద్వారా బిడ్డను పొందవచ్చని చెప్పి మోసం చేశారని డీసీపీ అన్నారు. సరోగసీ కోసం రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని, విశాఖకు చెందిన ఓ దంపతులను ఒప్పించానని నమ్రత ఒప్పించినట్లు రష్మి పెరుమాళ్ తెలిపారు. ఆ దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నట్లు చేస్తారని చెప్పారు. విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్ అని చూపించి మోసం చేశారన్నారు.




సికింద్రాబాద్
సృష్టి ఫెర్టిలిటీ కేసులో హైదరాబ్బాద్? పోలీసుల కీలక దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పలు కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించిందని పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్?లోని విజయవాడ, విశాఖ, తెలంగాణలోని సికింద్రాబాద్‌లో ఫెర్టిలిటీ సెంటర్లు నడిపారు.సరోగసి పేరుతో నమ్రత బాధితుల నుంచి రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల డబ్బులు వసూలు చేశారు. రకరకాలుగా ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బుల ఆశచూపి శిశువుల విక్రయానికి అక్రమంగా ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేసి వారిని సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు నమ్రత ఒప్పుకొన్నారు.

### సరోగసీ ప్రక్రియనే చేయలేదు

కొన్నాళ్లు గడిచిన తర్వాత విశాఖ హాస్పిటల్‌లో ఓ బాబును పిల్లలు కావాలనుకునే దంపతులకు ఇచ్చారు. సరోగసీకి అంగీకరించిన మహిళ అదనంగా డబ్బు అడుగుతున్నట్లు చెప్పి డాక్టర్ వాటిని తీసుకున్నట్లు విచారణలో గుర్తించా మని డీసీపీ తెలిపారు. ఈ కేసులో డాక్టర్ నమ్రత అసలు సరోగసీ పద్దతే చేయలేదు. శిశువు వద్దనుకున్న ఓ మహిళకు రూ.90వేలను చెల్లించారు. ఆమెకు శిశువు జన్మించగానే తీసుకున్నారు. ఆ తర్వాత దంపతులకు అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్టు చేయిస్తే మ్యాచ్ కాకపోవడంతో ఆ బిడ్డ తమకు చెందినది కాదని తేలినట్లు డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకులు చాలా నిబంధనలను ఉల్లంఘించారని అన్నారు.

---

## తెలంగాణలో 3 రోజులు
# భారీ వర్షాలు
### ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
### అనంతరం బేగంపేట నుంచి రాంచీకి



**టీ మీడియా ఆగస్టు 16 ,హైదరాబాద్ బ్యూరో**

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 19వరకు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరికలను జారీ చేసింది. రేపు హన్మకొండ, వరంగల్, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఎరుపు రంగు హెచ్చరికలను జారీ చేసింది.

### జలాశయాలను పరిశీలస్తూ ఉండండి

భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలు సిద్ధంగా ఉంచాలని, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలని సూచించారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న ఆయన లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు.

### రాకపోకలను నిషేధించండి

రాష్ట్రంలోని జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలనేలా వ్యవహరించాలన్నారు. వివిధ ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నీటి విడుదలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వాలని, పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని సీఎం రేవంత్? రెడ్డి అధికారులకు సూచించారు. నీరు నిలిచిన వంతెనలు, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని, నగర, పురపాలక, గ్రామ సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు.



### వెంటనే పరిష్కరించాలి

వైద్యారోగ్యశాఖ అధికారులు తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రేవంత్? రెడ్డి అన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హైదరాబాద్?లో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని చెప్పారు. అనంతరం బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి సీఎం రాంచీ బయలుదేరారు.

### కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

నిర్మల్? జిల్లాలోని కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పెద్దపల్లి జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద వస్తోంది. దీంతో అధికారులు ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని వదిలే అవకాశం ఉంది. నదీ పరివాహక ప్రాంతంలోని గ్రామాలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గొర్రెల కాపరులు, రైతులు మరింత జాగ్రత్త వహించాలని సూచించారు.

---

## 18న ట్రంప్‌తో భేటీ కానున్న జెలెన్‌స్కీ



**టీ మీడియా ఆగస్టు 16 వాషింగ్టన్ :**

సోమవారం (ఆగస్టు 18) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నట్లు, రష్యాతో జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకడానికి చర్చలు జరపనున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమర్ జెలెన్‌స్కీ శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన 'సోమవారం వాషింగ్టన్‌లో నేను అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కలవనున్నాను. రష్యా %-% ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికడానికి సంబంధించిన వివరాలపై మేము చర్చించనున్నాం. ట్రంప్ పంపిన ఈ ఆహ్వానానికి నేను కృతజ్ఞుడిని' అని జెలెన్‌స్కీ అన్నారు.కాగా, తాను యూరోపియన్ నేతలతో మాట్లాడే ముందు ట్రంప్‌తో భేటీ కానున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంపై రష్యా అధ్యక్షుడు పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో తాజాగా సమావేశమయ్యారు. అలస్కాలో జరిగిన ఇరువురి నేతల చర్చల అనంతరం మూడు రోజుల తర్వాత జెలెన్‌స్కీకి ట్రంప్ ఆహ్వానం పంపారు. అయితే పుతిన్, ట్రంప్‌ల మధ్య చర్చ జరిగినప్పటికీ.. యుద్ధానికి ముగింపు పలికేలా ఎటువంటి ప్రకటనలు చేయలేదు. అయితే అలాస్కాలో సమావేశం జరిగిన మరుసటిరోజే ఉక్రెయిన్ అధ్యక్షుడు యూరోపియన్ నేతలతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. అయితే ఇంతలోపే ట్రంప్ నుంచి ఆయనకు ఆహ్వానం అందింది. ఈ సమావేశంలో ట్రంప్‌తో రష్యా – ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు సంబంధించిన కీలక అంశాలను జెలెన్‌స్కీ చర్చించనున్నట్లు తెలుస్తుంది.

---

## ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలి

### లేకపోతే ఉద్యమం ఉధృతం

**టీ మీడియా ఆగస్టు 16 ,రాజమహేంద్రవరం :**



పోలవరం ముంపు ప్రజల కోసం నిర్మించిన పునరావాస కాలనీలలో వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని, తక్షణమే చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని సిపిఎం ఆల్ ఇండియా సెక్రెటరీ ఎం.ఎ.బేబీ హెచ్చరించారు. శనివారం తాళ్లూరు, నాగులపల్లి పునరావాస కాలనీలో ఎం.ఎ.బేబీ పర్యటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ %ో%. వేల కుటుంబాలు పోలవరం ప్రాజెక్టు కారణంగా మునిగిపోతున్నాయన్నారు. నిర్వాసితుల్లో 85 శాతం మంది ఆదివాసీలు ఉన్నారని తెలిపారు. పోలవరం నిర్వాసితులందరికీ గౌరవప్రదమైన పునరావాసం కల్పించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందని, కానీ సుదీర్ఘకాలంగా పూర్తి నిర్లక్ష్యం జరిగినట్లు స్పష్టమవుతుందని అన్నారు. నిర్మాణాల్లో నాణ్యత లోపం కారణంగా వర్షాలకు స్లాబులు నుంచి నీళ్లు కారిపోతున్నాయని, మరుగుదొడ్లు కూడా సక్రమంగా నిర్మించలేదని, తాగునీటి సౌకర్యము పూర్తిస్థాయిలో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ఉపాధి కోసం ప్రతిరోజు 30 నుంచి 40 కిలోమీటర్లు నడకన వెళ్లాల్సిన దుస్థితి ఇక్కడి ప్రజలకు నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించినప్పటికీ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు అని అన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాస గృహాలకు అర్హులైనవారు సైతం దూరమయ్యారని వివరించారు. వీటన్నిటినీ సిపిఎం రాష్ట్ర కమిటీ ఇప్పటికే ఆందోళన రూపంలో ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిందని, ఇప్పటికైనా తక్షణమే బాధ్యతాయుతంగా ప్రభుత్వం స్పందించాలని బేబీ డిమాండ్ చేశారు.అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం మాట్లాడుతూ %ో%. పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టంను అమలు చేయడంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి అని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.55 వేల కోట్లు కాగా, ప్రజల పునరావాసానికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేయాల్సింది ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులతో కూడిన పునరావాసం కల్పించాల్సిన బాధ్యతను గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు . తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను పరిశీలిస్తామని ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. ప్రజల సమస్యలు విన్నవించుకునేందుకు నోడల్ అధికారి సైతం అందుబాటులో లేరని చెప్పారు. ఈ నేపథ్యంలో పోలవరం నిర్వాసితులు జీవచ్ఛవాల్లా బతుకుతున్నారని అసహనాన్ని వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం కార్యదర్శి బి.కిరణ్, తూర్పుగోదావరి జిల్లా సిపిఎం కార్యదర్శి టి.అరుణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు లోతా.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

---

## తుంగ'భద్రత'కు పెనుముప్పు
### పని చేయని మరో 7 గేట్లు
మిగతా 3లో..

## శిబుసోరెన్ ఆశయాలతో ముందుకు
మిగతా 3లో..

# సరోగసీ రాకెట్‌లో ట్విస్ట్

- 6 ఫెర్టిలిటీ కేంద్రాలతో లింకులు



**టి మీడియా,ఆగస్ట్ 16,హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ దారుణాలు మరువక ముందే మరో ఘటన మేడ్చల్ జిల్లాలో వెలుగు చూసింది. అక్రమ సరోగసీ వ్యవహారంలో మొత్తం ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు మొత్తం 8 మంది కమర్షియల్ సరోగసీ, అక్రమ ఎగ్ ట్రేడింగ్ చేస్తూ శుక్రవారం (ఆగస్ట్ 15) పట్టుబడ్డారు. పేదింటి యువతులకు గేలం వేసి వారిని సరోగసీ, అండాల దానానికి ఒప్పించి, అందుకు ఖరీదు కట్టి జోరుగా దందా సాగిస్తున్నారు. తాజాగా ఈ వ్యవహారంలో మరికొన్ని సంచలనాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు 8 మందిని అరెస్టు చేసి, రిమాండ్ కి తరలించారు.

ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి అలియాస్ లక్ష్మి (45) ఏ1గా.. కుమారుడు నరేందర్ రెడ్డి (23) %ూ%2 నిందితులుగా ఉన్నారు. ఈ 8 మందిలో ఆరుగురు సరోగెంట్ తల్లుల చేత నిందితురాలు లక్ష్మ ప్రామెసరి బాండ్ రాయించుకుంది. పిల్లలను కని ఇచ్చే సరోగెంట్ తలులకు ఐదు నుంచి నాలుగు లక్షలు మాత్రమే ఇచ్చేలా ముందే నిందితురాలు లక్ష్మి వారితో ఒప్పందం కుదుర్చుకునేది. అయితే సరోగసి తల్లిదండ్రుల నుంచి మాత్రం 20 నుంచి 25 లక్షల రూపాయల వరకు లక్ష్మి వసూలు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

గతంలో పిల్లల విక్రయాలు సరోగసి కేసులో లక్ష్మని ముంబై పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. అయినా తీరు మార్చుకోని లక్ష్మి మళ్లీ పాత పద్ధతిలోనే నేరాలకు పాల్పడుతుంది. జైలు నుంచి విడుదలైన తర్వాత తిరిగి హైదరాబాద్‌కు వచ్చిన లక్ష్మి ఆమె కుమారుడు, కూతురు తిరిగి అదే దందా కొనసాగిస్తున్నారు. పోలీసుల సోదాల్లో ఘటనా స్థలంలో ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, గర్భాదారణ మందులు, హార్మోన్ ఇంజక్షన్లు భారీగా పట్టుబడ్డాయి. అలాగే పలు ఐవీఎఫ్ సెంటర్‌లకు వెళ్లిన దంపతుల వివరాలను ఏజెంట్ల ద్వారా లక్ష్మి సేకరిస్తున్నట్లు అక్కడి ఆధారాలను బట్టి తెలుస్తుంది. లక్ష్మి ఇంట్లో హెగ్డే హాస్పిటల్ తో సహా అను టెస్ట్ ట్యూబ్ సెంటర్, ఈవీఎఫ్ ఐవీఎఫ్, ఫర్టి కేర్, శ్రీ ఫెర్టిలిటీ, అమూల్య ఫెర్టిలిటీ సెంటర్‌లకు సంబంధాలు ఉన్నట్లు ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఐవీఎఫ్ హాస్పిటల్స్ తో లక్ష్మికి ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు జీహెచ్ఎంసీ అండ

- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు - స్వయం ఉపాధికి రుణాలు



**టి మీడియా, ఆగస్టు 16,హైదరాబాద్ :** సమాజంలో ఇన్నాళ్లూ వివక్షకు గురైన వారికి ఇప్పుడు చేయూత లభిస్తోంది. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొందరు ముందుకు వస్తున్నారు. స్వయం ఉపాధి పొందేందుకు వారిలో ఇంకొందరు సిద్ధమవుతున్నారు. ఇదంతా ట్రాన్స్‌జెండర్ల విషయంలో సమాజంలో వస్తున్న మార్పు, వారికి(ట్రాన్స్‌జెండర్ల) భవితపై కలుగుతున్న నమ్మకానికి నిదర్శనం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆదేశాల నేపథ్యంలో ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ విభాగాలు చొరవ చూపుతున్నాయి. ఓ సంస్థతో కలిసి జీహెచ్ఎంసీ 155 మంది ట్రాన్స్‌జెండర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చింది. వారిలో 151 మంది స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకు రూ.1.50 కోట్ల రుణం అందించడంలో బల్దియా కీలకంగా వ్యవహరించింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ విభాగంలో ఇప్పటికే 38 మంది ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు.

**గ్రాఫిక్ డిజైనింగ్‌లో శిక్షణ**

జీహెచ్ఎంసీ సహకారంతో చందానగర్‌లో లైట్ హౌస్ కమ్యూనిటీస్ నైపుణ్య కేంద్రంలో నిరుద్యోగులకు కొన్నాళ్లుగా ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా నలుగురు ట్రాన్స్‌జెండర్లు మధురాజ్, ఇమ్రాన్‌ఖాన్, నవీన, వరుణ్‌తేజ్‌లో ఆ కేంద్రంలో గ్రాఫిక్ డిజైన్ కోర్సుల్లో 15 రోజులపాటు శిక్షణ ఇచ్చారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ నలుగురికి మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్‌లు జాబ్ ఆఫర్ లెటర్లు అందించారు.



## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**టీ మీడియా, ఆగస్టు 16, మేడ్చల్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ వాసులు సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో 200 మంది బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిసమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమనిఅన్నారు. ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు. అనంతరం 60 గజాలు, లక్ష్మీ నగర్ లో ప్లాట్ నెం.46 నుండి ప్లాట్ నెం. 584 వరకు ఇందిరమ్మ కాలనీ లోని 81 బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు సీసీ రోడ్స్ పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి 84 - బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు వాసులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది ఉందని గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి సదురు అధికారులతో మాట్లాడి మున్సిపాలిటీ ఫండ్స్ ద్వారా బోర్ వెల్స్ ను మంజూరు చేయించి బోర్ వెల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి రెడ్డి బాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, రఫియ బేగమ్, ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, వెంకటేష్, రాజు, బాలరాజు, శ్రీనివాసు, షరీఫ్, నరసింహులు, సుధీర్, గోపాల్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తిన అధికారులు



**టీ మీడియా, ఆగస్టు 16, ఓదెల :** కడెం ప్రాజెక్టు తో పాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో రామగుండంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 20 గేట్లు ఎత్తి దిగువకు 53, 800 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. నది పరివాహక ప్రాంతంలో చేపలు పట్టేవారు, పశువుల కాపరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## సస్పెక్ట్ షీట్స్ కౌన్సిలింగ్




**టీ మీడియా, ఆగస్టు 16, మేడ్చల్ :** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్ షీట్స్ ఉన్న వ్యక్తులు అందరిని శనివారం రోజు పోలీస్ స్టేషన్ కు పిలిచి. వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు కౌన్సిలింగ్ లో భాగంగా ఎవరైనా క్రిమినల్ కేసులో పాల్గొంటే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని,వారి పైన గ్యాంగ్ ఫైల్ ఓపెన్ చేస్తామని వారికి వార్నింగ్ ఇచ్చారు. అలాగే ఎవరైతే గత కొన్ని సంవత్సరాలుగా సత్ప్రవర్తన కలిగి ఉండి ఎలాంటి కేసులలో పాల్గొనకుండా ఉన్న వ్యక్తుల యొక్క సస్పెక్ట్ షీట్లను క్లోజ్ చేస్తామని అన్నారు. దయచేసి అందరూ కూడా ఎలాంటి క్రిమినల్ కేసుల్లో పాల్గొనవద్దు అని జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య వారికి వార్నింగ్ ఇచ్చి జాబ్ కౌన్సిలింగ్ ఇచ్చారు.



## సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**టీ మీడియా, ఆగస్టు 16, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని శ్రీ విజయ గణపతి దేవాలయంలో శనివారం ధ్వజ సూర్యనారాయణ,సంతాన నాగేంద్ర, మూషిక వాహన పునః ప్రతిష్ట చేయడం జరిగింది. ఉదయం 6 గంటల నుండి విజయ గణపతి స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము, చండీ పారాయణం,మంటప నిత్య పూజలు 9 గంటలకు భక్తులచే సామూహిక లక్ష్మీ గణపతి నవగ్రహ దుర్గ సూక్త హెూమాలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు ఏకాదశ రుద్ర హెూమం స్వామివారికి బిల్వార్చన హారతి మంత్రపుష్పం, చతుర్వేదసేవలు ,తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగిది. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు రాజేందర్ శర్మ, సతీష్ శర్మ,రామకృష్ణ శర్మ ,సురేష్ శర్మ, వేదపండితులు బ్రాహ్మశ్రీ చందేశ్ శర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనము చేసుకొన్నటువంటి వారై భగవత్ కృపకు పాత్రులు అయినారు. అలాగే మందమర్రి ఆలయ కమిటీ అధ్యక్షుల నేతృత్వంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిపించడం జరిగింది.

# తుంగ'భద్రత'కు పెనుముప్పు

## పని చేయని మరో 7 గేట్లు



**టి మీడియా, ఆగస్టు 16, అమరావతీ బ్యూరో :** తుంగభద్ర జలాశయం గేట్లకు ప్రమాదం పొంచి ఉంది. జలాశయంలోని 33 గేట్లలో ఏడు గేట్లకు వరద ఉద్ధృతికి దెబ్బతిన్నాయి. ఆ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని బయటకు వదలాలన్నా, వరద తగ్గాక దించాలన్నా మొరాయిస్తున్నాయి. వీటిని ఆపరేట్ చేస్తే ప్రమాదం జరగొచ్చని డ్యాం ఇంజనీర్లు మూడు రాష్ట్రాల ప్రభుత్వాలకు నివేదించారు. తెలుగు రాష్ట్రాలకు జీవనాడి లాంటి తుంగభద్ర జలాశయం గేట్లకు ముప్పు ముంచుకొస్తోంది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఆగస్టు 10న జలాశయం 19 నెంబర్ గేటు కొట్టుకపోయింది.ఏపీ ప్రభుత్వ చొరవతో అతి కష్టంమీద ప్రవాహం ఉండగానే స్టాప్? లాగ్? గేటును అమర్చి రికార్డు సృష్టించారు. ఈ స్టాప్ లాగ్ గేటుకు రెండు వైపుల ఉన్న 18, 20 నెంబర్ గేట్లను ఎట్టి పరిస్థితిలో తెరవకూడదని అప్పట్లోనే డ్యాం నిపుణులు కన్నయ్యనాయుడు అధికారులకు చెప్పారు. గత ఏడాది తరహాలోనే ప్రస్తుతం టీబీ డ్యాంకు వరద వస్తోంది. మళ్లీ కర్ణాటకలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం టీబీ డ్యాంకు 23వేల క్యూసెక్కుల వరద కొనసాగుతుండగా, దిగువనున్న నదికి రెండు గేట్ల ద్వారా పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయానికి మొత్తం 33 గేట్లు ఉండగా వీటిలో ఇప్పటికే 19 గేటు స్టాప్? లాగ్? కాగా, 18,20 నెంబర్ల గేట్లను తెరవద్దని నిపుణులు చెప్పారు. వీటితో పాటు మరో ఐదు 4, 17, 24, 27, 28 నెంబర్ల గేట్లను కూడా తెరిస్తే మళ్లీ మూయడానికి వీలుపడదని తెలుస్తోంది. డ్యాంపై ఉన్న ఎనిమిది గేట్లు నీటి తటాకాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని కోల్పోయాయని నీటి విడుదలకు ఆస్కారం లేదని టీబీ బోర్డు అధికారులు తేల్చారు. ఈ సీజన్?లో వచ్చే కొద్ది పాటి ప్రవాహాలకు ఈ ఏడు గేట్లు ఎట్టి పరిస్థితుల్లో తెరవరాదని డ్యాం భద్రత పర్యవేక్షణ అధికారులు చెప్పారు. ఒకవేళ ఈ సీజన్?లో భారీ ప్రవాహం వస్తే మాత్రం అన్ని గేట్లు తెరవాల్సి వస్తుందని, ఆ రోజు ప్రవాహ వేగం, వచ్చే నీటి పరిమాణాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని బోర్డు అధికారుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కొత్త గేట్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకొని అధికారుల ద్వారా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినా ఆ ప్రభుత్వం స్పందించలేదు. దీంతో ఏపీ ప్రభుత్వమే చొరవతీసుకొని కొత్త గేట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతం డ్యాంకు అమర్చనున్న కొత్త గేట్లు కర్ణాటకలోని గదగలో తయారవుతున్నాయి. వచ్చే సీజన్?కు ఏపీ ప్రభుత్వం డబ్బు వెచ్చించి గేట్లు మార్పించనుంది. అయితే ఈ సీజన్?లో భారీ ప్రవాహం వస్తే పరిస్థితి ఏమిటనేదానిపై టీబీ డ్యాం అధికారులు రోజువారీ నీటి ఇన్? ఫ్లో సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిధులు వెచ్చించి గేట్లు తయారీ ప్రారంభించినందున కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు కూడా సహకరించి గేట్లు మార్పించకపోతే వచ్చే ఏడాది డ్యాం భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఇంజనీర్లు హెచ్చరిస్తున్నారు.

## గల్ఫ్ కంట్రీకి వెళ్లి చిక్కుకున్న ఎండపల్లి వాసి



**టీ మీడియా,ఆగష్టు,17: ఎండపల్లి:** పొట్ట కూటి కోసం గల్ఫ్ కంట్రీకి వెళ్లి చిక్కుకున్న ఎండపల్లి వాసి ఉందతమిది,ఉన్న ఊరిలో ఉపాధి కరువై కుటుంబ సభ్యుల పోషణ భారమై తెలంగాణ వ్యాప్తంగాయువత ఎడారి బాటను ఎంచుకుంటు న్నారు. ఏజెంట్ల మాయమాటలు వినియూవకులు లక్షల్లో జీతాలు సంపాదించవచ్చని ఎన్నోకలలు కంటున్నారు. లక్షల రూపాయలు ఏజెంట్లచేతుల్లో పోసియువకులుగల్ఫ్, బాటపట్టి మోసపోతున్నారు. తిర అక్కడికి వెళ్ళాక యువత గల్ఫ్ లో పడే కష్టాలకు అంతే లేదు. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మంతెన కిరణ్,తండ్రి చుక్కయ్య అనే గల్ఫ్ కార్మికుడు తన సహచరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని వీడియో కాల్ ధ్వారవేడుకుంటున్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మంతెన కిరణ్ కుటుంబ సభ్యులకు,మిత్రులకు వీడియో కాల్ ధ్వార మాట్లాడుతూ. తన తో పాటు తెలంగాణ నుంచి ఆరుగురు ఆంధ్రకు చెందిన మరో ముగ్గురు మొత్తం 9 మంది దుబాయిలో ఏజెంట్ చేతిలో మోసపోయమని చాలా ఇక్కట్లు పడుతున్నాము అని వారి నుంచితప్పించుకొని రహస్యంగా ఒక పైపుల కంపెనీలో తల దాచుకొని ఇక్కడి నుండి వీడియో కాల్ ద్వారా మీకు సమాచారం అందిస్తున్నాము అని దయచేసిముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పందించి స్వాదేశానికి వచ్చేలా చేయాలనీ మా ప్రాణాలు కాపాడి మమ్మల్ని స్వాదేశానికి రప్పించేలా చేయాలనీ తిండి లేక రోజు రోజుకు ఆరోగ్యం క్షినిస్తుందనిమాప్రాణాలు కాపాడాలను ఏడుస్తూ గోడు వెళ్ళబోసుకున్నాడు. గల్ఫ్ బాధితులు ఒక్కొక్కరు చెప్పే బాధలు వింటే కడుపు తరుక్కు పోతున్న హృదయ విదారక సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇక్కడ నుంచి ఏజెంట్ కంపెనీ వీసా పేరుతో పంపిస్తున్న యువత అక్కడికి వెళ్లి మోసపోతున్నారు. వాస్తవాలు తెలుసుకుని బతుకు జీవుడా అంటూ రావడానికి మళ్ళీ ఇంటి నుండిడబ్బులువేయించుకుని కొందరుతప్పించుకొని స్వగ్రామం చేరుతున్నారు. మరికొందరు దిక్కుతోచక అక్కడే ఉంటూ ఏళ్ల తరబడి జైల్లో మగ్గుతున్న వారు ఎందరో వున్నారు. మరికొందరు తప్పించుకొని తిరుగుతూ ప్రాణాలు పోగొట్టుకున్న వారు ఎందరో ఉన్నారు. కిరణ్, తల్లి తండ్రి భార్య మమత, మాట్లాడుతూ. ఎలాగా అయినా కిరణ్ ని రప్పించాలని తన మీదనే ఆధార పడి జీవిస్తున్నాం అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఏడుస్తూవేడుకున్నారు. తన పిల్లలు సైతం బోరున విలపిస్తూ మా దాడిని తొందరగా రప్పించాలని ఏడుస్తూ అన్నా మాటలు స్థానికులకు కంట తడి పెట్టిస్తున్నాయి.



## శిబుసోరెన్ ఆశయాలతో ముందుకు

### -సీఎం రేవంత్ నివాళులు



**టి మీడియా,ఆగస్ట్ 16, రాంచి:** దేశం గర్వించదగిన గిరిజన నేత, దిషోం గురు, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శిబుసోరెన్ స్వంత గ్రామం జార?ండ్ రామ్‌గఢ్ జిల్లాలోని నమ్రాలో సంప్రదాయ గిరిజన ఆచారాలతో నిర్వహించిన దిషోం గురు శ్రద్ధాంజలి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబుసోరెన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు. శిబు సోరెన్ గారు జార?ండ్ కు మాత్రమే కాకుండా దేశంలోని గిరిజన, అణగారిన వర్గాల పక్షాన బలమైన స్వరం వినిపించారని, వారి జీవితం ఆ వర్గాల కోసం అంకితం చేశారని కొనియాడారు. గిరిజన సమాజ ప్రయోజనాల కోసం శిబుసోరెన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా శిబు సోరెన్ కుమారుడు, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గారితో పాటు కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## తుమ్మలను కలసిన ఎన్ బి ఆర్

**టీ మీడియా, ఆగస్టు 16, మేడ్చల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి .వారితోపాటు కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ గడ్డమీది భరత్ గౌడ్ పాల్గొన్నారుపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ గడ్డమీది భరత్ గౌడ్ పాల్గొన్నారు.

## కుమారుడిని చంపిన కన్నతల్లి

### - 10నెలల తరువాత వీడిన మిస్టరీ



**టి మీడియా,ఆగస్ట్ 16, మెదక్ :** వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ఓ తల్లి కన్న కుమారుడిని ప్రియుడితో కలిసి హత్య చేసిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్?కు తరలించారు. ఈ సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్?లో జరిగింది. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను తుప్రాన్? డీఎస్పీ నరేంద్ర గౌడ్? వెల్లడించారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం**

తూప్రాన్ మండలం వెంకటాయపల్లికి చెందిన మహమ్మద్ రెహానాకు సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మక్తమైలారం గ్రామానికి చెందిన జహంగీర్?తో 30 ఏళ్ల క్రితం వివాహం అయింది. వీరికి అహ్మద్ పాషా అనే 25 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. పాషా జన్మించిన కొద్దిరోజులకే తండ్రి మృతి చెందడంతో తల్లి రెహానా కుమారుడు అహ్మద్ పాషాతో వెంకటాయిపల్లిలో నివసిస్తుంది. ఆమె కూలీ పనులు చేస్తున్న సమయంలో మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కందల భిక్షపతితో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. విషయం తెలుసుకున్న కుమారుడు అహ్మద్ పాషా పలుమార్లు తల్లిని మందలించాడు. అలా చేయొద్దని వారించాడు. అయినా రెహానా కొడుకు మాటను పెడచెవిన పెట్టింది. ఇదే విషయంపై తల్లీకుమారుడి మధ్య పలు మార్లు గొడవలు జరిగాయి.

**వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని :** వివాహేతర సంబంధం విషయం తన కుమారుడికి తెలిసిపోయిందని రెహానా ప్రియుడికి చెప్పడంతో ఇద్దరు కలిసి అతడిని హత్యచేసేందుకు ప్రణాళికలు రచించారు. కొడుకు అడ్డు తొలగించుకుంటే తన ప్రియుడితో హాయిగా ఉండొచ్చని కసాయి తల్లి భావించింది. గతేడాది నవంబర్ 28న ఇదే విషయంపై మాట్లాడాలని చెప్పి రమ్మని అహ్మద్ పాషాని పిలిచారు. ఆబోతుపల్లి గ్రామ శివారులో భిక్షపతి తన బైక్?పై ఆహ్మద్?ని ఎక్కించుకుని హల్దీవాగువైపు తీసుకువెళ్లాడు.

**మద్యం తాగించి.. చున్నీతో ఉరివేసి**

హల్దీవాగు వద్దకు చేరుకున్నాక అహ్మద్? పాషాని నమ్మించి మద్యం తాగించారు. వారు కూడా తాగారు. అనంతరం అహ్మద్ పాషా ఇద్దరిని వారించాడు. మీరు ఇలా చేయడం కరెక్ట్ కాదని చెబుతుండగా తల్లి రెహానా తన దగ్గర ఉన్న చున్నితో మెడకు ఉరి వేసింది. మద్యం మత్తులో ఉన్న అహ్మద్ ఏమి చేయలేకపోయాడు. వెంటనే ప్రియుడు భిక్షపతి తన వెంట తెచ్చిన తాడుతో మెడకు గట్టిగా ఉరి వేసి చేతులు కట్టేశాడు. అహ్మద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అహ్మద్ చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత ఇద్దరు కలిసి పక్కనే ఉన్న హల్దీవాగులో పడేసి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. గతేడాది నవంబర్ 28న మెదక్ జిల్లా తుప్రాన్ మండలంలోని ఆబోతుపల్లి గ్రామ శివారు హల్దీవాగులో ఓ యువకుడి మృతదేహం లభ్యమైంది. మృతుడి వివరాలు లభించకపోవడంతో గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రోజులు గడుస్తున్నప్పటికీ ఎక్కడా ఆధారాలు లభించకపోవడంతో తుప్రాన్ పరిసర ప్రాంతాల్లో మృతదేహం ఫోటోలతో పోస్టర్లను అతికించారు.

**మృతుడి తల్లిపై అనుమానం కలిగి ప్రశ్నించడంతో :** ఆగస్టు 15న ఓ వ్యక్తి పోలీసులు అతికించిన పోస్టర్?ను చూసి తుప్రాన్ పోలీస్ స్టేషన్?కి వచ్చి. మృతుడి పేరు అహ్మద్ పాషా అని అతడి వయసు 25 ఏళ్లు ఉంటుదని పోలీసులకు వివరించారు. మృతుడి స్వగ్రామం తుప్రాన్ మండలంలోని వెంకటాయిపల్లి గ్రామంగా చెప్పాడు. దర్యాప్తులో టెక్నాలజీని జోడించి పోలీసులు మృతుడి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో పాషా తల్లి రెహనా ఇంట్లోనే ఉంది. దింతో పోలీసులకు తల్లిపై అనుమానం వచ్చింది. కొడుకు కనిపించకుండా 9 నెలలవుతున్నప్పటికీ తల్లి ఫిర్యాదు చేయకపోవడంతో ఆమె కుమారుడిని ఏదో కారణంతో చంపేసి ఉంటుందని అనుమానించారు. తల్లిని పోలీసులు విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

**ఇన్ని రోజులు బతికే ఉన్నాడని నమ్మించి :** పోలీసులకు మృతదేహం దొరికినా మృతుడి అదృశ్యంపై ఫిర్యాదు రాకపోవడంతో ఇన్ని రోజులు విషయం బయటికి రాలేదు. మరోవైపు తన కుమారుడు హైదరాబాద్?లో ఉండి జాబ్ చేస్తున్నాడని గ్రామస్తులకు తల్లి రెహనా నమ్మించింది. చివరికి ఓ వ్యక్తి పోస్టర్ చూసి పోలీసులకు వివరాలు చెప్పగా తల్లి బాగోతం బయటపడింది. ఈ ఘటన బయటకి రావడంతో గ్రామస్తులు షాక్ కి గురయ్యారు. ఇన్ని రోజులు కొడుకు బతికే ఉన్నాడని నమ్మించిన రెహానాపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసును చేధించిన పోలీసులకు డీఎస్పీ నరేందర్ గౌడ్ రివార్డు ప్రకటించారు.